


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :118 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ సోమవారం 23 ఫిబ్రవరి 2026



# కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసింది

2

ఏఐ సదస్సులో కాంగ్రెస్ నగ్న రాజకీయాలు చేసిందన్న ప్రధాని
విదేశీ అతిథుల ముందు దేశం పరువు తీశారని ఫైర్
కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమి భాగస్వాములకు మోదీ ధన్యవాదాలు

ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగిన 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోనే అత్యంత పురాతన పార్టీ అయిన కాంగ్రెస్ సైద్ధాంతికంగా దివాలా తీసిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని ఆదివారం మీరట్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో విమర్శించారు.కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు

# ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు...

**పదవీ విరమణ వరకూ వేటు!**

ఐపీఎస్ సునీల్ కుమార్‌పై కొనసాగనున్న సస్పెన్షన్
ప్రభుత్వం కీలక ఉత్తర్వులు
రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రధాన ఆరోపణలు
సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వాదన



2

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు: - సీఎం రేవంత్ రెడ్డి



2

నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం
రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన

# పెట్టుబడుల వాతావరణాన్ని దెబ్బతీసింది జగనే

గతంలో జగన్ తీసుకున్న నిర్ణయాలను ఏకరువు పెట్టిన లోకేశ్
కపట ప్రేమతో ఇప్పుడు నీతులు చెబుతున్నారంటూ తీవ్ర విమర్శ



2

ఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. పెట్టుబడుల వాతావరణాన్ని దెబ్బతీసిన జగన్ ఇప్పుడు దేశ ప్రతిష్ఠ గురించి మాట్లాడటం కపట ప్రేమను ప్రదర్శించడమేనని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్టు పెట్టారు.

# రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్ అంటూ కొత్త నిర్వచనం

బీజేపీకి కొత్త అర్థం చెప్పిన షర్మిల... చంద్రబాబు, జగన్ పై తీవ్ర విమర్శలు
చంద్రబాబు, జగన్‌లు బీజేపీకి బానిసలుగా మారారని షర్మిల విమర్శ
మోదీ చైనా రోబోను ప్రదర్శించినప్పుడు వీరి నోళ్లు పెగల్లేదని ఎద్దేవా
చంద్రబాబుది అధికారిక పొత్తు కాగా, జగన్‌ది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆరోపణ
రైతుల కోసం కాంగ్రెస్ నిరసన చేస్తుంటే ఉగ్రకోణం అంటారా అని ఫైర్



2

# ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటి

కాంగ్రెస్, మజ్లిస్ అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని పిలుపు
కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆరోపణ



తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయని, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అరాచకాలు సృష్టిస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కామారెడ్డిలో కాటిపల్లి వెంకటరమణా రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తతలు, ఎంపీ ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు తదితర అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రౌడీ రాజ్యం నడుస్తోందని ఆరోపించారు.
ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన సంఘటనలు ప్రతి ఒక్కరు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ఇంటిపైనే దాడులు చేయడం అమానుషమని అన్నారు. ఇక సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కామారెడ్డిలో అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆత్మరక్షణ కోసం అడ్డుకుంటే దాడి చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బాన్సువాడలో 70 మందిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. బాన్సువాడలో రాళ్లదాడి చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. మజ్లిస్ పార్టీని కాపాడటానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు



# ఏపీలో భారత్‌నెట్ విస్తరణ...

2

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక ఒప్పందం

ఏపీలో భారత్‌నెట్ విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం -ప్రాజెక్టు అమలుకు రూ. 2,432 కోట్లు విడుదల చేయనున్న కేంద్రం
సుమారు 5 లక్షల గ్రామీణ గృహాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లు రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు
ఏపీ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (APBIL) ఆధ్వర్యంలో పనులు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ముందడుగు వేశాయి. అమెండెడ్ భారత్‌నెట్ ప్రాజెక్ట్ (ఏబీఎన్)ను రాష్ట్రంలో సమర్థంగా అమలు చేసేందుకు ఇరు ప్రభుత్వాల మధ్య ఒక ముఖ్యమైన సహకార ఒప్పందం (వీఓజ) కుదిరింది. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

# ఏపీ సీఎం చంద్రబాబుతో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ

సీఎం చంద్రబాబుతో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల సమావేశం
ఏవియేషన్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులపై చర్చలు
తమ కార్యకలాపాలపై సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చిన సంస్థ
ఏపీలో ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను వివరించిన సీఎం



2

# భారత్ అమ్ములపొదిలో శత్రుభీకర అస్త్రం

ఏప్రిల్-మే నాటికి భారత నావికాదళంలోకి చేరనున్న అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమన్
ఇప్పటికే ఉన్న అరిహంత్, అరిఘాత్ కంటే పెద్దది, ఎక్కువ క్షిపణులను మోసుకెళ్లగలదు

2

సముద్ర జలాల్లో భారత అణు నిరోధక సామర్థ్యం అనూహ్యంగా పెరగనుంది. దేశీయంగా నిర్మించిన మూడో అరిహంత్-శ్రేణి అణు బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గామి (ఎస్ఎస్‌బీఎన్) 'ఐఎన్ఎస్ అరిదమన్' (ఎస్4) ఈ ఏడాది ఏప్రిల్ లేదా మే నెలలో నావికాదళంలోకి ప్రవేశించేందుకు సిద్ధమైంది.



## రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్ అంటూ కొత్త నిర్వచనం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సీఎం చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారిద్దరూ ప్రధాని నరేంద్ర మోదీకి ప్రచారకర్తలుగా, బీజేపీ ఎదుట బానిసలుగా మారారని, స్వప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టే తోలుబొమ్మలని ఆమె తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబుది బీజేపీతో అధికారిక పొత్తు అయితే, జగన్‌ది అక్రమ పొత్తు అంటూ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్ అని, వీరంతా మోదీ కోసం పనిచేస్తున్నారని షర్మిల ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ... "ఏఐ సదస్సు వేదికగా ప్రధాని మోదీ ఒక చైనా రోబో బొమ్మను ప్రదర్శించి 70 దేశాల ముందు దేశ ప్రతిష్ఠను దిగజార్చారు. భారతీయ ప్రతిభను తొక్కిపెట్టి చైనా ఉత్పత్తులను చూపించి దేశానికి అవమానం తలపెట్టినప్పుడు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడి నోళ్లు ఎందుకు పెగల్లేదు? అప్పుడు వారికి సిగ్గుగా అనిపించలేదా? కాంగ్రెస్ నిరసనలు తెలిపినప్పుడు మాత్రం వారి నోర్లు పెగిలాయి" అని వ్యాఖ్యానించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, బాధ్యత గురించి బాబు, ఐక్యత గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దేశం కోసం పోరాడుతుంటే మద్దతివ్వాల్సింది పోయి, అధికార పక్షానికి వంత పాడటం సిగ్గుచేటన్నారు. "ట్రంప్ పర్యటన సందర్భంగా అమెరికా ప్రయోజనాల కోసం సున్నా సుంకాలకు ఒప్పుకొని భారత రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టారు. ఇది రైతాంగానికి మరణశాసనం లాంటి బ్లాక్ డీల్ అని, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరమని చెబుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ నిరసన తెలిపింది. ఈ వాస్తవాన్ని చంద్రబాబు, జగన్ అర్థం చేసుకోకపోవడం వారి అవివేకం" అని షర్మిల పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌కు మద్దతు పెరుగుతుండటం చూసి ఓర్వలేకే బీజేపీ తమ నిరసనకు ఉగ్రవాద కోణాన్ని అంటగడుతోందని, ఇది కేంద్ర ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. మోదీ కాషాయ కామెర్లు సోకిన వారు ఇలా కాకుండా ఎలా మాట్లాడతారని ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసింది .

ఈ ఘటనపై మోదీ స్పందిస్తూ, "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ప్రజలు కష్టపడుతుంటే, దేశ ప్రగతిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సదస్సును భారత్ నిర్వహించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. కానీ కాంగ్రెస్ ఈ ప్రపంచ వేదికను తమ నీచ, నగ్న రాజకీయాలకు వాడుకుంది" అని అన్నారు. "విదేశీ అతిథుల ముందు కాంగ్రెస్ నేతలు నగ్నంగా నిలబడ్డారు. అసలు మీ నగ్నత్వం దేశానికి ఇప్పటికే తెలుసు, మళ్లీ కొత్తగా బట్టలు విప్పాల్సిన అవసరం ఏముంది?" అని ప్రధాని ప్రశ్నించారు. సొంత దేశం పరువు తీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. తనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు తన సమాధి తవ్వాలని చూడటం, తన తల్లిని దూషించడం వంటివి చేస్తున్నారని, అయితే దేశ ప్రతిష్ఠకు సంబంధించిన కార్యక్రమంలో ఇలా ప్రవర్తించడం హద్దులు మీరడమేనని అన్నారు. దేశం పరువు తీసిన వారిని విమర్శించాల్సింది పోయి, కాంగ్రెస్ అగ్రనేతలు ఆ నిరసనకారులను ప్రశంసించడం దురదృష్టకరమని మోదీ వ్యాఖ్యానించారు. అయితే, ఈ ఘటనపై కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీలో భారత్‌నెట్ విస్తరణ...

ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రానికి రూ. 2,432 కోట్ల నిధులను కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సుమారు 5 లక్షల కుటుంబాలకు ఫైబర్ కనెక్షన్ల ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందించడం. దీని అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఞాదీ×ూ) పేరుతో ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఞూఎ)ను ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను డిజిటల్ భారత్ నిధి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సమకూర్చనున్నాయి. కేంద్రం తరఫున డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13,426 గ్రామ పంచాయతీల్లో నెట్‌వర్క్‌ను విస్తరించనున్నారు. ఇందులో భాగంగా, ఇప్పటికే ఫేజ్-× కింద ఉన్న 1,692 పంచాయతీల్లోని నెట్‌వర్క్‌ను ఆధునీకరిస్తారు. అలాగే, ఫేజ్-×× కింద 11,254 గ్రామాల్లో డిజిటల్ కనెక్టివిటీ పనులను పూర్తి చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు. వీటికి అదనంగా, స్థానిక అవసరాలు, డిమాండ్‌ను బట్టి 3,942 గ్రామాల్లో లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటారు. ప్రాజెక్టు సజావుగా సాగేందుకు అవసరమైన రైట్ ఆఫ్ వే అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, క్షేత్రస్థాయిలో సమన్వయం వంటి బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. గ్రామాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడం ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈ-గవర్నెన్స్ సేవలు మరింత పటిష్టంగా ప్రజలకు అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఒప్పందం గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ విప్లవానికి బాటలు వేస్తుందని, సమ్మిళిత అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి, సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్ వేటును మరోసారి పొడిగించింది. ఆయనపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ ముగిసే వరకు లేదా ఆయన పదవీ విరమణ చేసే తేదీ వరకు (ఏది ముందైతే అది) సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1993 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సునీల్ కుమార్ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ అడిషనల్ డీజీగా, ఆ తర్వాత సీఐడీ చీఫ్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో, అప్పటి నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలపై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆయనపై క్రిమినల్ కేసు (క్రైమ్ నెం. 187/2024) నమోదైంది. ప్రస్తుతం ఈ కేసు ఏసీబీ కోర్టులో విచారణ దశలో ఉంది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో సునీల్ కుమార్‌ను తిరిగి సర్వీసులోకి తీసుకుంటే సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని, దర్యాప్తు పారదర్శకంగా సాగేందుకు సస్పెన్షన్ పొడిగింపు తప్పనిసరి అని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వీటితో పాటు, ప్రభుత్వ అనుమతి లేకుండా 2020 నుంచి 2024 మధ్య పలుమార్లు విదేశాలకు వెళ్లడం, అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలపై కూడా ఆయన ఏసీబీ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్ (డిసిప్లిన్ & అప్పీల్) రూల్స్, 1969లోని రూల్ 3(3) ప్రకారం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సునీల్ కుమార్ పదవీ విరమణ తేదీ 2026 జూన్ 30 కావడంతో, అప్పటివరకు కేసుల విచారణ పూర్తికాకపోతే ఆయన సర్వీసులో చేరకుండానే రిటైర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## భారత్ అమ్ములపొదిలో శత్రుభీకర అస్త్రం

ప్రస్తుతం ఇది సముద్ర పరీక్షల తుది దశలో ఉందని రక్షణ రంగ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామం భారత నావికాదళ శక్తిని, ముఖ్యంగా ప్రతీకార దాడి సామర్థ్యాన్ని శిఖర స్థాయికి చేర్చనుంది.

విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసెల్ (ఞూఎ) ప్రాజెక్టు కింద ఐఎన్ఎస్ అరిదమన్‌ను నిర్మించారు. 7,000 టన్నుల బరువున్న ఈ జలాంతర్గామి, ఇదివరకే సేవలు అందిస్తున్న ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అరిఘాత్ (6,000 టన్నులు) కంటే పెద్దది, శక్తిమంతమైనది. దీని బరువు పెరగడం వల్ల క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యం కూడా గణనీయంగా పెరిగింది.

పాత నౌకల్లో కేవలం నాలుగు వర్టికల్ లాంచ్ సిస్టమ్ (ఞూూ) ట్యూబ్‌లు ఉండగా, అరిదమన్‌లో వీటి సంఖ్యను ఎనిమిదికి పెంచారు. దీని ద్వారా ఒకేసారి 24 స్వల్ప శ్రేణి ఖ-15 సాగరిక (750 కి.మీ. పరిధి) క్షిపణులను లేదా 8 మధ్యంతర శ్రేణి ఖ-4 (3,500 కి.మీ. పరిధి) క్షిపణులను ప్రయోగించవచ్చు. భవిష్యత్తులో రానున్న 6,000 కి.మీ. పరిధి గల ఖ-5 క్షిపణులను కూడా మోసుకెళ్లేలా దీనిని రూపొందించారు

అరిదమన్‌కు 83 మెగావాట్ల సామర్థ్యం గల కాంపాక్ట్ లైట్ వాటర్ రియాక్టర్ (జూఔ=) శక్తిని అందిస్తుంది. ఇది చాలా తక్కువ శబ్దం (లో అకౌస్టిక్ సిగ్నేచర్) చేస్తుంది. దీంతో పాటు అనెకోయిక్ టైల్స్, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'ఉషస్', 'పంచేంద్రియ' వంటి అత్యాధునిక సోనార్ వ్యవస్థల వల్ల సముద్ర గర్భంలో శత్రు రాడార్లకు, సోనార్లకు చిక్కకుండా అత్యంత రహస్యంగా కదలగలదు. ఉపరితలంపై గంటకు 12-15 నాట్ల వేగంతో, నీటి అడుగున 24 నాట్ల వేగంతో ఇది ప్రయాణిస్తుంది. అరిదమన్ చేరికతో, భారత వ్యూహాత్మక దళాల కమాండ్ (ఞాఖీజ) పరిధిలోకి మూడు అణు జలాంతర్గాములు వస్తాయి. దీనివల్ల 'నిరంతర సముద్ర పర్యవేక్షణ' (జశీఅఱఅబశీబం ఞా-ూఱు ఐవవతీతీవఅఎవ) సాధ్యమవుతుంది. అంటే, కనీసం ఒక అణు జలాంతర్గామి ఎల్లప్పుడూ సముద్రంలో పహారా కాస్తూ, శత్రువుల నుంచి ముప్పు ఎదురైతే వెంటనే ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉంటుంది. దీనిని విశాఖపట్నం సమీపంలోని అత్యంత భద్రత కలిగిన నావికా స్థావరం 'ప్రాజెక్ట్ వర్ష'లో మోహరించనున్నారు.

ఇది భారత అణు త్రివిధ దళాల (భూమి, గగనతలం, సముద్రం) సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేస్తుంది. ఇదే సమయంలో రష్యా నుంచి చక్ర-××× అటాక్ సబ్‌మెరైన్, జర్మనీ సహకారంతో ప్రాజెక్ట్-75(×) కింద మరో ఆరు జలాంతర్గాముల నిర్మాణం వంటి ప్రాజెక్టులతో భారత నావికాదళం తన శక్తిని మరింత విస్తరించుకుంటోంది.

## పెట్టుబడుల వాతావరణాన్ని దెబ్బతీసింది జగనేనన్న లోకేశ్

ఢిల్లీ ఏఐ సదస్సులో జరిగిన నిరసన దేశానికి తలవంపులు తెచ్చిందని, రాజకీయ విబేధాలున్నా ప్రపంచ వేదికపై దేశ గౌరవాన్ని కించపరచవద్దని జగన్ వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన లోకేశ్, జగన్ గతాన్ని గుర్తు చేస్తూ పలు ఆరోపణలు చేశారు. 'భారత్‌లో పెట్టుబడుల వాతావరణానికి అందరికంటే ఎక్కువ నష్టం కలిగించిన వ్యక్తి, ఇప్పుడు నకిలీ సానుభూతి ప్రదర్శిస్తున్నారు. ఈ కపటత్వం ఆశ్చర్యం కలిగిస్తోంది' అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ గతంలో తీసుకున్న పలు నిర్ణయాలను లోకేశ్ ఏకరువు పెట్టారు. 2017లో ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును అడ్డుకునేందుకు విమానాశ్రయంలో ధర్నా చేశారు. 2019లో అంతర్జాతీయ పెట్టుబడిదారులతో కుదిరిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు. 2020లో అమరావతిలో సింగపూర్ ప్రభుత్వం పెట్టాల్సిన పెట్టుబడులను అడ్డుకున్నారు. 2025లో ప్రభుత్వ నిధుల సమీకరణను నిలిపివేయాలని ఆర్‌బీఐకి లేఖ రాశారు. ఇప్పుడు 2026లో ఏఐ సదస్సు ఘటనపై ఆందోళన చెందుతున్నట్టు నటిస్తున్నారని లోకేశ్ విమర్శించారు.

## ఏపీ సీఎం చంద్రబాబుతో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ

ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై ప్రముఖ సంస్థ డైనమాటిక్ టెక్నాలజీస్ ఆసక్తి కనబరిచింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. డైనమాటిక్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ ఉదయంత్ మల్హోత్రా నేతృత్వంలోని బృందం ఈ భేటీలో పాల్గొంది.

ఈ సందర్భంగా ఏవియేషన్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో తమ సంస్థ కార్యకలాపాలు, అనుభవాన్ని వివరిస్తూ ప్రతినిధులు సీఎంకు ప్రజంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా రక్షణ రంగంలో తమకున్న నైపుణ్యాన్ని వారు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు ఉన్న అపార అవకాశాలను, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను, విధానాలను వారికి తెలిపారు. ఈ సమావేశంలో డైనమాటిక్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పి. చలపతి, డైరెక్టర్ అహిల్యా మల్హోత్రా, సీఈఓ ఆండ్రియా మిలానీ, యూరప్ కార్యకలాపాల సీనియర్ ఎగ్జిక్యూటివ్ క్రిస్టినా లిడేగార్డ్ పాల్గొన్నారు. ప్రభుత్వ పక్షాన పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ఆదివారం ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాస్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం

### - సోలార్ వాటర్ హీటింగ్ సిస్టమ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అమర్ మరియు ఎంపీ దగ్గుమళ్ల

పలమనేరు,

పట్టణ ఏరియా ఆసుపత్రిని జిల్లాస్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మరియు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు సంయుక్తంగా ప్రకటించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆదివారం 6వేల లీటర్ల కెపాసిటీతో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ హీటింగ్ సిస్టంను కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వార్డులను పరిశీలించి రోగులకు అక్కడ అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సౌకర్యాలు బాగున్నాయని వైద్యులు,సిబ్బంది సైతం సేవలు బాగా అందిస్తున్నారని పలువురు కితాబిచ్చారు. తదనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పలమనేరు ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అప్ గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఇక్కడకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రోగులకు అవసరమైన చాలా సౌకర్యాలను కల్పించడం జరిగిందని, త్వరలో లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన 6వేల లీటర్ల వాటర్ హీటింగ్ సిస్టంతో రోజుకు సుమారు 3వందల మంది రోగులు వేడి నీళ్లను వినియోగించుకోవచ్చని తెలిపారు. అయితే సౌకర్యాలతో పాటు పనిచేసే వైద్యులు మరియు సిబ్బంది మంచి సేవలు అందించినప్పుడే ఆసుపత్రికి మంచి పేరు వస్తుందని, ఆ దిశగా పనిచేసి అందరి మన్ననలు పొందాలని ఎంపీ సూచించారు. తదనంతరం మెరుగైన సేవలు అందించిన వైద్యసిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ పద్మాంజలి, ఆస్పత్రి సూపరింటెండెంట్ మమతారాణి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, వైద్యులు సుబ్రహ్మణ్యం, యుగంధర్ లతో పాటు బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, టీడీపీ నాయకులు కుట్టి, ఖాజా, క్రిష్ణమూర్తి, మదన్, కిరణ్, పర్వీన్, మాభాష, లోకేష్, శ్రీనివాసులు, వెంకటరమణ తదితరులు ఉన్నారు.



# నాయనమ్మకు అంత్య క్రియలు నిర్వహించిన మనుమరాలు

విజేత మంగళగిరి





చిన్నతనం నుంచి కన్నతల్లి దూరమైనా అన్ని తానై ఆ మనుమరాలిని కన్న కూతురుకంటే మిన్నగా చూసుకున్న నాయనమ్మ మృతి చెందడంతో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించి రుణాన్ని తీర్చుకుంది ఓ మనమరాలు. వివరాలలోకి వెళితే... గుంటూరు నగరంలోని గుజ్జన గుండ్ల కు చెందిన వృద్ధురాలు పాశం లక్ష్మమ్మకు ఒక కుమారుడు, కుమార్తె కలరు. వృద్ధురాలి కొడుకు శ్రీనివాసరావు, కోడలు సుశీల కుటుంబ కలహాల నేపథ్యంలో గత మూడు దశాబ్దల క్రితం విడిపోయి వేరువేరుగా జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె కాగా కుమారుడిని తల్లి సుశీల తన వెంట తీసుకుని వెళ్ళిపోగా ఏడాది వయసు కలిగిన చిన్నారి పాపను భర్త వద్దనే వదిలి పెట్టింది. దీంతో నాయనమ్మ లక్ష్మమ్మ ఆ చిన్నారి పాపను పెంచి పెద్ద చేసి మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన నాగరాజు తో వివాహం జరిపించారు. గత ఏడేళ్ల క్రితం కుమారుడు మృతి చెందడంతో వృద్ధురాలు లక్ష్మమ్మ యర్రబాలెంలోని తన మనుమరాలి వద్దనే తలదాచుకుంటుంది. ఈ క్రమంలో వృద్ధాప్యంతో బాధపడుతున్న లక్ష్మమ్మ శనివారం రాత్రి తన మనుమరాలి నివాసంలోనే తుది శ్వాస విడిచింది. తనను చిన్నతనం నుంచి కన్న తల్లి కంటే మిన్నగా సాకిన నాయనమ్మ లక్ష్మమ్మ కు అంత్యక్రియలు నిర్వహించి తన రుణాన్ని తీర్చుకుంది.

## దేవరపల్లి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

విజేత దేవరపల్లి :



తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో ఆదివారం సాయంత్రం కారు మబ్బులు కమ్ముకొని ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో జనజీవనం అస్తవ్యస్తంగా తయారైది. ఈ భారీ వర్షంతో కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల హోర్డింగులు కూలిపోయాయి దీంతో ప్రజలు. ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు మరోపక్క ఈ భారీ వర్షంతో రోడ్లన్నీ నీట మునిగాయి. అకాల వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

## తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ వారి మహా కూటములు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు విడదల రజిని

విజేత చిలకలూరిపేట



చిలకలూరిపేట నియోజకవర్గంలోని రాజాపేట గ్రామంలో నిర్వహించిన తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ వారి మహా కూటములు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు విడదల రజిని

## బుట్టాయగూడెం ఎం పీ పీ ను సన్మానించిన ఏలూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల.

విజేత . బుట్టాయగూడెం.

బుట్టాయగూడెం ఎంపీపీ తెల్లం రమణను వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్ సన్మానించారు. బుట్టాయిగూడెం ఖలీద్ ఫహద్ మజీదు నందు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎంపీపీ రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిక్కాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆది నుండి పార్టీకి అండగా ఉన్న కుటుంబానికి ఈ ఎంపీపీ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పార్టీకోసం కష్టపడిన వారికి అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని దుర్గా ప్రసాద్ ఆకాంక్షించారు. సాలువాతో ఎంపీపీ రమణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం కో ఆప్షన్ నెంబర్ బాజీ, మాజీ జి సి సి డైరెక్టర్ తెల్లం చిన్నారావు, మజీద్ అధ్యక్షులు షేక్ ఇమామ్, కార్యదర్శి ఆటో బాజీ,షాజహాన్ పాల్గొన్నారు.



## "సీనియర్ పురుషుల కృష్ణా జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ జట్టు ఎంపిక"



విజేత గన్నవరం క్రీడా ప్రతినిధి :

కృష్ణా జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో సీనియర్ పురుషుల కృష్ణా జిల్లా జట్టు ఎంపిక నిర్వహించినట్లు ఆ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి యం. నరేంద్ర బాబు పత్రికలకు తెలిపారు. కాగా ఎంపికైన జట్టు లో యన్. చరణ్ (అల్లాపురం )బి. హరి చరణ్ కె. వంశీ కృష్ణ (ప్రజ్ఞ స్కూల్ గన్నవరం ) జి. కిరణ్ (జడ్ పి. హై స్కూల్ పెద్ద ఆవుటపల్లి ) బి. రాకేష్ (సాయి శ్రీనివాస స్కూల్ పెద్ద ఆవుటపల్లి)కె. బాల మురళి కృష్ణ, జి. కార్తిక్ (ప్రజ్ఞ స్కూల్ గన్నవరం )యన్. సంపత్ (యస్ టి. జాన్స్ స్కూల్ గన్నవరం )సి హెచ్. అవినాష్ (ప్రజ్ఞ స్కూల్ గన్నవరం)యం. సందీప్ (జడ్ పి బాలుర హై స్కూల్ గన్నవరం)యం యశ్వంత్ (జడ్. పి హై స్కూల్ కేసరపల్లి )బి. సంజయ్ రాణా (స్రవంతి స్కూల్ గన్నవరం)పి. హర్ష వర్ధన్, డి. నవీన్,(జడ్ పి. హై స్కూల్ గన్నవరం )స్టాండ్ బై యస్. కె షరీఫ్, యస్ కె నాగూర్ రెహాన్, సి.హెచ్ దుర్గ కృష్ణ, జి. రాజశేఖర్ లు ఉన్నట్లు నరేంద్ర తెలిపారు. ఎంపిక కార్యక్రమం లో సీనియర్ వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు హాజరైనారు.ఎంపికైన జట్టు మార్చి 7 వ తేదీ నుండి ప్రకాశం జిల్లా సంతనూతలపాడు లో జరుగబోయే ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల సీనియర్ పురుషుల టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు కృష్ణా జిల్లాజట్టును పంపడం జరుగుతుందని నరేంద్ర తెలిపారు.ఖ

# అరకు వేలి పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఎస్పి అభిషేక్.



విజేత అరకులోయ..

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల కేంద్రంలో ఆదివారం పాడేరు డిఎస్పి అభిసెట్ అరకు వ్యాలీ పోలీస్ స్టేషను సందర్శించిరు, పోలీస్ స్టేషన్ యొక్క రికార్డ్స్ మరియు పెండింగ్ లో ఉన్న కేసులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులను తొందరగా పూర్తి చేయాలని సిఐ శ ఎల్ హిమగిరి. కి మరియు ఎస్ఐ జి గోపాలరావు. ఆదేశించారు , రోడ్ యాక్సిడెంట్లు అవ్వకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని , అరకు పరిధిలో గంజాయి పండించడం గాని గంజాయి రవాణా పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు, పోలీస్ టేషన్ సిబ్బంది వాళ్ళ యొక్క డ్యూటీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## పోలవరంలో బిటి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి...

విజేత జీలుగుమిల్లి

పోలవరం మండలంలోని ఇటుకలకోట గ్రామం నుండి రేపల్లెవాడ జంక్షన్ వరకు రూ.3.3 కోట్లతో బిటి రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏపీ ట్రైకార్ చైర్మన్, ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కి, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో రోడ్లకు పూర్వ వైభవం తెచ్చేలా సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ శ్రీకారం చుట్టారన్నారు. వేల కోట్ల నిధులతో గుంతలు పూడ్చడం, మరమ్మతులతో పాటు నూతన రోడ్ల నిర్మాణం చేస్తున్నారన్నారు.రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ట్రైకర్ చైర్మన్, శాప్ డైరెక్టర్ లకు ప్రజలు అభినందనలు తెలిపారు. అలాగే నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు రహదారిని అందుబాటులోకి తేవాలని సంబంధిత కాంట్రాక్టర్ను వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఇంటికలకోట సర్పంచ్ సున్నం. చంద్రమ్మ, పోలవరం టిడిపి మండల అధ్యక్షులు మంగిన. వెంకటరమణ (కొండ) జనసేన మండల అధ్యక్షులు గునపర్తి. సత్యనారాయణ,(చిన్ని) ఐ టి డి పి అధ్యక్షులు కోడి. శ్రీనివాస్, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కరిబండి. నాగరాజు, మాజీ ఎంపీటీసీ సున్నం. గంగాజలం,పోలవరం నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, వింజరం నీటి సంఘం అధ్యక్షులు పాయం. వెంకటేష్, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల (కొండబాబు) ( రాజా) జనసేన మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల.సాయి కృష్ణమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు జల్లేపల్లి. ధర్మరాజు,(రాజా) జనసేన నాయకులు సిద్ధన. రామకృష్ణ, మామిడిపల్లి. వరప్రసాద్, నల్ల రాంబాబు, నాగేంద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

### -గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు

విజేత నల్లజర్ల:



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం పని చేస్తుందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంనల్లజర్ల మండలం పోతవరం గ్రామ కొత్తపేట చంద్రన్న కాలనీలో ఏర్పాటు చేయనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి 4 0 లక్షల నిధులు మంజూరు చేసి భూమి పూజ చేశారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఈ భవన నిర్మాణానికి 40 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. గ్రామ ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందేలా ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయనున్నాం. అని అన్నారు, జల జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రజలకు శాశ్వతంగా స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు 35 లక్షల నిధులతోలి ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ కుళాయిలనుప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు. మండల పార్టీ అధ్యక్షులు తాతిని సత్యనారాయణ. మాజీ సర్పంచ్ పసుమర్తి రతీష్. సర్పంచ్ నూతి కుర్తి లక్ష్మణరావు. ఉప సర్పంచ్ ఏలేటి సత్యనారాయణ. (జె డి) ఎంపీడీవో ఎం వి. ఎస్ సత్యనారాయణ. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎం పోసమ్మ.. పంచాయతీ కార్యదర్శి మెస్సయ్య రాజు. ఎం చిన్న రామారావు. తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## నూతన వధూవరులు మౌనిక - గీతానాథ్ లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సోమేపల్లి వెంకటసుబ్బయ్య

విజేత ఎడ్లపాడు



ఎడ్లపాడు గ్రామం వాస్తవ్యులు గొరిజాల రవీంద్ర బాబు కుమార్తె వివాహం చిలకలూరిపేట పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ నందు అంగరంగ వైభవంగా జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు మౌనిక – గీతానాథ్ లను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సోమేపల్లి వెంకటసుబ్బయ్య .ఈకార్యక్రమంలో వారివెంట లివలేటి హిమవంతరావు , కల్లూరి బుల్లియ్య ,నాగభూషణం దొప్పలపూడి హరిబాబు తదితరులున్నారు.

## నూతన వధూవరులు లీల సాయి ప్రియ - పవన్ కళ్యాణ్ లను ఆశీర్వదించి, న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ...

విజేత చిలకలూరిపేట



చిలకలూరిపేట పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ నందు శనివారం సాయంత్రం విజయ హనుమాన్ ఫ్లవర్ డెకరేషన్స్ & లీలా సాయి లైటింగ్స్ అధినేత అన్నపురెడ్డి కోటేశ్వరరావు కుమార్తె వివాహానిశ్చయ తాంబూలాల వేడుక జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులు లీల సాయి ప్రియ – పవన్ కళ్యాణ్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .

## ఉత్సాహంగా 'సంస్కృత భారతి' పరీక్షలు



విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

స్థానిక మహతి సంస్కృత శిక్షణ కేంద్రంలో ఆదివారం 'సంస్కృత భారతి' ఆధ్వర్యంలో సరళ, సుగమా పరీక్షలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. కొలచన మహతి పర్యవేక్షణలో నిర్వహించిన పరీక్షలకు సరళ విభాగంలో నలుగురు, సుగమా విభాగంలో 11 మంది విద్యార్థులు హాజరయ్యారు. తాడేపల్లిగూడెంలో ఈ కేంద్రం ద్వారా పరీక్షలు నిర్వహించడం ఇది వరుసగా రెండో ఏడాది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షులు శ్రీ గరికిపాటి బాపయ్య శర్మ, సంస్కృత అధ్యాపిక బాలా త్రిపుర సుందరి మాట్లాడుతూ బాల్యం నుంచే సంస్కృత భాషపై అవగాహన కల్పించడం అవసరమన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొలచన శ్రీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 34 దేశాల్లో విస్తరించిన సంస్కృత భారతి శాఖ మన పట్టణంలో ఉండటం విశేషమన్నారు.చిన్న వంతెన సమీపంలోని బ్రహ్మంగారి గుడి ఎదురు సందులో ఉన్న ఈ కేంద్రం ద్వారా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 108 బాలకేంద్రాల మాదిరిగానే సేవా దృక్పథంతో సంస్కృతాన్ని నేర్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, భాషాభిమానులు పాల్గొన్నారు.



# చెత్త సంపద కేంద్రాలు

# మందుబాబులకు అడ్డా

**-పరివేక్షణ లోపంతో ప్రజాధనం దుర్వినియోగం**

**-పట్టించుకోని అధికార యంత్రాంగం**











విజేత దేవరపల్లి:
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మేజర్ పంచాయతీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు మందుబాబులకు అడ్డా గా మారాయి. లక్షలాది రూపాయలు ప్రజాధనం వెచ్చించినప్రభుత్వ సంకల్పం నీరు గారుతుశీది. సంబంధిత శాఖ అధికారుల అలసత్వం వల్ల. నిర్లక్ష్యం కారణంగా అవి నిరుపయోగంగా మారుతున్నాయి దేవరపల్లిలో మండలంలో మొదటగా 2014 లో ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మండలంలోని ప్రతి గ్రామంలో చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటుకు 7: 50 లక్షలు రూపాయలు వెచ్చించారు. అప్పట్లో దేవరపల్లి చెత్త సంపద కేంద్రం తాటి ఆకు పాకలతో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మరొకసారి ఐదున్నర లక్షలు కేటాయించి రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు. తప్ప దానిని వినియోగించకపోవడంతో మందు బాబులకు అడ్డగా మారాయి.ఇవన్నీ పంచాయతీ రాజ్. మండల పరిషత్. ఉపాధి హామీ పథకం నిధులతో సమకూర్చారు. కానీ వాటిని నిర్వహణలో సంబంధిత అధికారులు దృష్టి పెట్టకపోవడంతో అవి మరుగున పడిపోతున్నాయి. మరోపక్క గ్రామాల్లో ఎక్కడ చూసినా రోడ్ల పక్కన చెత్త కుప్ప తెప్పలుగా దర్శనం ఇస్తున్నాయి. అయినా పంచాయతీ అధికారులు నామమాత్రంగా మాత్రమే పనులు నిర్వహిస్తున్నారు మండల కేంద్రంలో పరిస్థితి ఇలా ఉంటే గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వం చేపడుతున్న పథకాలను అధికారులు చిత్తశుద్ధితో పనిచేయకపోవడంతో వాటి పరిస్థితి ఇలానే ఉంటాయి. ఈ సమస్యపై మండల ఈవో పి ఆర్ డి. ప్రస్తుత దేవరపల్లి పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రాజారావు ను వివరణ కోరగా మండలంలో అన్ని గ్రామాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలు పనిచేస్తున్నాయని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను అధికారులు. సమన్వయంతో పనిచేయకపోవడంతో నీరుగారి పోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ప్రభుత్వ పథకాలు అమలులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు మండల ప్రజలు కోరుతున్నారు.

# నియంత్రణ లేని మద్యం అమ్మకాలు.

**వీధి వీధిన..వాడ వాడల..గ్రామ గ్రామాన అనాధికార బెల్ట్ షాపుల జోరు.పట్టించుకునే వారు ఎవరు.**

విజేత అరకులోయ..
కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రైవేటు మద్యం పాలసీలో మద్యం అమ్మకాలపై నియంత్రణ లేకపోవడంతో గ్రామ గ్రామాన, వీధి వీధిన,వాడవాడల అనాధికారిక బెల్టు షాపుల జోరు అధికమవుతుంది.కొంతమంది మద్యం షాపుల యజమానులు దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న సంకల్పంతో ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ గ్రామీణ పల్లె ప్రాంతాల్లో మద్యం ఏరులై పారే విధంగా చూస్తున్నారు. దీనికి నిదర్శనమే అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ కేంద్రంలో ఉన్న బన్ను వైన్స్,బాలు వైన్స్ పేర్కొనవచ్చు.ఈ వైన్ షాపులలో మద్యం అమ్మకాలు ఎటువంటి నియంత్రణ లేకుండా అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మద్యం అమ్మకాలపై కఠినంగా వ్యవహరిస్తామని,ఎక్కడ బెల్ట్ షాపులు నిర్వహించిన ఉపేక్షించబోమని, బెల్టు షాపులకు ఏ మద్యం షాపు నుండి మద్యం సీసాలు సరఫరా అవుతున్నాయో ఆ మద్యం షాపుకు మొదటి విడతగా ఐదు లక్షల జరిమానా విధిస్తామని, తదుపరి కూడా ఇదే తప్పు జరిగితే షాపు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే ఆ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ అరకులోయ మండల కేంద్రంలో గల బన్ను వైన్స్, బాలు వైన్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు జరుపుతూ బెల్టు షాపులు పెరిగేలా చేస్తున్నారు.అంతేకాకుండా బన్ను, బాలు వైన్ షాప్ల యజమానులు నేరుగా బెల్టు షాపులకు యదేచ్ఛగా మద్యం సరఫరా చేయడం పై అరకులోయ మండలంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. నియంత్రణ లేని మద్యం అమ్మకాల వలన ప్రస్తుతం గ్రామ గ్రామాన వీధి వీధిన అణాధికారిక బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వ మద్యం దుకాణాలలో ఒకరికి మూడు మద్యం సీసాలు మాత్రమే విక్రయించేవారు. దీనివలన బెల్టు షాపుల జోరు తగ్గుముఖం పట్టింది.అనధికార బెల్టు షాపులు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉన్న విధంగా గతంలో లేవని చెప్పవచ్చు .ప్రస్తుతం ప్రైవేటు మద్యం దుకాణాల వలన ఎక్కడికక్కడ బెల్టు షాపులు దర్శనమిస్తూ మందుబాబుల అనారోగ్యంతో చలగాటమాడుతూ వారి కుటుంబాలను చిన్న భిన్నం చేస్తున్నాయి.మండలంలో హట్టగూడ,తుడం,సుంకరమెట్ట, లోతేరు, గన్నెల, బస్కి, మంజగూడ తదితర గ్రామాలలో ఇబ్బడి ముబ్బడిగా అనాధికార బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. అయినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో ఎలా మౌనంగా ఉండి పోతున్నారో అర్థం కావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. అనధికారిక బెల్టు షాపు నిర్వాహకులు ఒక్క మద్యం సీసా పై 50 రూపాయలు ఆదనంగా వసూలు మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ఈ ఆదన్నపు 50 రూపాయల వసూలలో వైన్ షాప్ కి కొంత, ఎక్సైజ్ శాఖకు మరికొంత కమిషన్లను బెల్ట్ షాపుల యజమానులు నెలవారీగా చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నఅరకులోయ సర్కిల్ ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు.ఎక్సైజ్ శాఖ అధికారులు తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలు గ్రామాలకు చెందిన గిరిజనులు అంటున్నారు. కూటమి ప్రభుత్వానికి మాయని మచ్చ తెచ్చే విధంగా అరకులోయ మండలంలో జరుగుతున్న మద్యం అక్రమాలపై బెల్ట్ షాపుల నిర్వహణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి అరకులోయ కేంద్రంలో ఉన్న బన్ను,బాలు వైన్స్ లో జరుగుతున్న ఇష్టా రాజ్య మద్యం అమ్మకాలు అనాధికారిక బెల్టు షాపులకు మద్యం తరలింపు తదితర వాటిపై సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని మద్యం దుకాణాన్ని సీజ్ చేయాలని పలు గ్రామాలకు చెందిన గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో మద్యం దుకాణం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.






# త్రాగనీరుపై శ్రద్ధ వహించండి

**పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే షాజహానభాష**



రామసముద్రం 22 విజేత మండలంలోని త్రాగనీటిపై శ్రద్ధవహించాలని మదనపల్లి శాసనసభ్యులు సాజన్ భాషా ఆదివారం మండల ప్రజా పజరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు వీరికి గ్రామాలలో ఎక్కడ త్రాగనీటి సమస్య రాకుండా శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయంలో రైతులకు ప్రభుత్వం నుండి సబ్సిడీ వచ్చే పరికరాలను వారికి అందే విధంగా వ్యవసాయ అధికారి చూడాల్సిన బాధ్యత అని ఆయన తెలిపారు అనంతరం అనంతరం పంచాయతీరాజ్ త్రాగనీటిపైన బోర్ల నందు నీరు రాకపోతే ట్యాంకర్ల ద్వారా ప్రజలకు అందించే విధంగా ఉండాలని ఆయన తెలియజేశాడు అనంతరం ఎంపీపీ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కేసీ పల్లి పంచాయతీలోని వనగానపల్లి గ్రామం నందు స్కూల్ ప్రహరీ గోడ మరుగుదొడ్లు నిర్మించాలని ఆయనకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లతీఫ్ డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ మండల వ్యవసాయ అధికారి జాఫర్ పశువైద్యాధికారి పావని ఎంఈఓ 2 ఆంజనేయులు టిడిపి నాయకులు మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ కృష్ణంరాజు తిప్పన్న ఎక్స్ జెడ్పిటిసి ముని వెంకటస్వామి కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు

# దేవరపల్లి భాష్యం స్కూల్లో

# పది విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



విజేత దేవరపల్లి;
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం దేవరపల్లి మండలం దేవరపల్లి భాష్యం స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా విచ్చేసిన దేవరపల్లి మండల విద్యాశాఖాధికారి కె భరత రాజు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని పదవ తరగతి తరువాత ఆసక్తి వున్న కోర్సులను ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు.భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి పేరయ్య నాయుడు మాట్లాడుతూ తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొనే భావోద్వేగ భరితమైనది ఈ వీడ్కోలు సభ అని,జీవితంలో .మరొక అధ్యాయానికి అడుగులు వేస్తున్నందుకు ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందని విద్యార్థుల విజయాలను విజయాలుగా భావిస్తారని అన్నారు.ఓర్పు,ధైర్యం,దయ,క్రమశిక్షణ వంటి విలువలను జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో భాష్యం ఛాంప్స్ ప్రిన్సిపాల్ షేక్ షబానా,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవుని వాక్యంతో ప్రజలకు రక్షణ : ప్రత్తిపాటి

**- కూటమిప్రభుత్వం అన్నిమతాలను, వర్గాలను గౌరవిస్తోంది.**

**- చిలకలూరిపేటలోని మహాకూటముల్లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.**









విజేత చిలకలూరిపేట
దేవుని వాక్యంతో ప్రజల కష్టాలు తొలగించి, వారికి రక్షణ కల్పించేందుకు, దేవుని ఆత్మతో ప్రజలను పరిశుద్ధులను చేసేందుకు మహా కూటములు ఏర్పాటు చేయడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట మండలం రాజాపేట గ్రామంలో తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ వారి నేత్రత్వంలో దైవజనులు బ్రదర్ షాలెం రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న మహా కూటములకు ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని షాలెం రాజు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్తిపాటి క్రైస్తవ సమాజాన్ని ఉద్దేశించి తన సందేశం వినిపించారు. రాజకీయాలకు అతీతంగా దైవ కార్యక్రమాలు నిర్వహించే వారిలో షాలెం రాజు ఒకరని, వారి ప్రతి ప్రార్థనా పేదల సంతోషం, ఆరోగ్యం కోసమే ఉంటుందని, వారి నేత్రత్వంలో జరుగుతున్న మహాకూటములు ప్రజల జీవితాల్లో తప్పకుండా మార్పు తీసుకొస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కాకాని, గుంటూరులో జరిగే మహాకూటములు, సభలను మించి చిలకలూరిపేటలో షాలెం రాజు మహా కూటములను ఏర్పాటు చేయడం నిజంగా క్రైస్తవులకు గర్వకారణమన్నారు. కూటమిప్రభుత్వం సర్వమతాలను గౌరవిస్తుందని, అన్నివర్గాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గంజి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# బినామీ రిసార్ట్స్ సొంతం చేసుకోవడానికి కుటిలయత్నాలు.

## రిజిస్ట్రేషన్ కోసం గిరిజనేతరుడి తాపత్రయం. మండిపడుతున్న గిరిజనులు. సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్.

విజేత అరకులోయ..

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మన్య ప్రాంతంలో బినామీ పేరుతో నిర్వహణలో ఉన్న ఓ రిసార్ట్స్ ను సొంతం చేసుకునేందుకు ఓ గిరిజనేతరుడు తనకున్న పలుకుబడితో సొంతం చేసుకునేందుకు చేస్తున్నాడు. వాస్తవానికి బినామి రిసార్ట్స్ నడుపుతున్న వ్యక్తి మూడు నెలల క్రితం పలు కారణాలతో మృతి చెందడంతో ఈ రిసార్ట్స్ నిర్వహణ గురించి ముందుగానే తెలుసుకొని ఆ మరణించిన వ్యక్తితో పరిచయాలు ఉన్న గిరిజనేతరుడు ఏ విధంగానైనా ఆ రిసార్ట్స్ ను సొంతం చేసుకొని నడుపుకోవాలన్న కుట్రకు తెర తీశాడు. ఈ కుట్రలో భాగంగానే రిసార్ట్స్ ను నడిపిన వ్యక్తి చనిపోయిన కొద్ది రోజులకే కుట్రతో ఆ రిసార్ట్స్ కొండపల్లి రిసార్ట్స్ అని పేరు పెట్టి గిరిజనేతరుడు దాన్ని పూర్తిగా సొంతం చేసుకోవాలని లోపాయి కారిక కుట్రలు కుతంత్రాలకు తెర తీసినట్లు తెలుస్తోంది. ఇక వివరాల్లోకి వెళితే అరకు లోయ లోతేరు ప్రధాన రహదారిలో చినలబుడు పంచాయతీ గొందివలస గ్రామానికి వెళ్లే రహదారిలో విజయవాడకు చెందిన షరీఫ్ అనే వ్యక్తి ఇక్కడ రిసార్ట్స్ నిర్మాణం చేపట్టి నిర్వహిస్తూ వస్తున్నాడు. ఈయనకు అరకులోయ పట్టణానికి చెందిన గిరిజనేతరుడైన ఓ వ్యక్తి బాగా దగ్గరై పరిచయం పెంచుకొని నమ్మకస్తుడుగా మారాడు. వీరి పరిచయం ఇలా కొనసాగుతుండగానే షరీఫ్ అనే వ్యక్తి ఆకస్మాత్తుగా మరణించాడు. దీంతో ఆ రిసార్ట్స్ ను ఏ విధంగానైనా సొంతం చేసుకోవాలన్న దురాలోచన గిరిజ నేతరుడులో మొదలైంది.




బినామీ రిసార్ట్స్ యజమాని చనిపోవడం ఈ రిసార్ట్స్ కు సంబంధించిన వివరాలన్నీ గోప్యంగా ఉండడం గిరిజనేతరుడికి వరంగా మారింది. దీన్ని ఆసరాగా చేసుకొని రిసార్ట్స్ బోర్డు మార్చి కొండపల్లి రిసార్ట్స్ గా పేరు పెట్టి నిర్వహణ కొనసాగించడం ప్రారంభించాడు. అంతేకాకుండా ఎప్పుడు కైనా ఇబ్బందులు తలెత్తుతాయన్న ముందస్తు కుట్ర ఆలోచనతో గిరిజనేతరుడు తమ్ముడు అత్త కుటుంబానికి చెందిన వ్యక్తి పేరు మీద ఆ రిసార్ట్స్ ను రిజిస్ట్రేషన్ చేయించాలనే నిర్ణయానికి వచ్చాడు. తమ్ముడు అత్త కుటుంబీకులు గిరిజన కులానికి చెందిన వారి కావడంతో ఆ కుటుంబంలో ఒకరు పేరు మీద రిసార్ట్స్ రిజిస్ట్రేషన్ చేయిస్తే భవిష్యత్తులో తనకు ఎటువంటి ముప్పు ఉండదనే ఆలోచన చేశాడు. ఈ ఆలోచనలో భాగంగానే రిజిస్ట్రేషన్ కోసం స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి దరఖాస్తు కూడా చేసుకున్నాడు. ఇది ఇలా ఉండగా బినామి రిసార్ట్స్ యజమాని చనిపోతే వారి కుటుంబానికి ఏమాత్రం డబ్బులు చెల్లించకుండా కనీసం లీజు కూడా తీసుకోకుండా కుట్రతో రిసార్ట్స్ ని సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు గిరిజ నేతరుడు కొనసాగిస్తుండడంపై ఈ ప్రాంత గిరిజనులు మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా గొందివలస రహదారిలో సరిఫ్ కు రిసార్ట్స్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన గిరిజనులు తమకు ఏమీ తెలియదని ఇంతవరకు తాము ఏ పత్రాలు మీద సంతకాలు చేయలేదని తమకు తెలియకుండానే సదరు గిరిదనేతరుడు యజమాని షరీఫ్ మృతిని ఆసరాగా చేసుకుని రిసార్ట్స్ సొంతం చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని భూములు ఇచ్చిన గిరిజనులు చెబుతున్నారు. తమ సంతకాలు లేకుండా తమ అనుమతులు ఇవ్వకుండా ఏ విధంగా అక్రమ రిజిస్ట్రేషన్కు గిరిజనేతరుడు ప్రయత్నిస్తారని అధికారులు కూడా ఏ విధంగా సహకరిస్తారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా గొందివలస రహదారిలో ఉన్న రిసార్ట్స్ అక్రమ నిర్మాణం అని రెవెన్యూ ,పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండా టౌన్ ప్లానింగ్ మ్యాప్ లేకుండా రిసార్ట్స్ నిర్మించాలని చట్ట విరుద్ధంగా రిసార్ట్స్ నిర్మాణం జరిగినప్పటికీ అధికారులు ఇంతవరకు ఎందుకు మౌనంగా ఉండిపోయారని ఆదివాసి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అనాధికారికంగా రిసార్ట్స్ నిర్మాణం జరగడం వలనే ప్రస్తుతం ఆ



రిసార్ట్స్ ను సొంతం చేసుకునేందుకు గిరిజనేతరుడు పరుగులు తీస్తున్నాడని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. గొందివలస రహదారిలో నిర్వహణలో ఉన్న కొండపల్లి రిసార్ట్స్ అక్రమ నిర్మాణం పై చినలబుడు పంచాయతీ కార్యదర్శి మహేష్ ను అక్షర విజేత సంప్రదించగా గొందివలస రహదారిలో ఉన్న కొండపల్లి రిసార్ట్స్ నిర్మాణానికి పంచాయతీ తరపున ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఇంతవరకు ఎటువంటి టాక్సు కూడా విధించలేదని ఆ రిసార్ట్స్ వివాదాస్పదంగా ఉండడంతో పంచాయతీ ఏమాత్రం జోక్యం చేసుకోలేదని,రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఎటువంటి పత్రాలు పంచాయతీ కార్యాలయానికి సమర్పించకపోవడంతో పన్నులు విధించలేదు అన్నారు. దీనిపై పరిశీలన జరిపి తదుపరిచార్యులు తీసుకుంటామన్నారు.

# టిడ్కో గృహస్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం: ప్రత్తిపాటి

**- రూ.3.60 కోట్లతో 30 గదుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాం. - స్థానికంగా నివాసముంటూ, ఉపాధి లేని వారికే ఈ షాపులు కేటాయిస్తాం.**

**- దుకాణ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.**

విజేత చిలకలూరిపేట

5,520 టిడ్కో గృహాల్లో నివసించే పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడేలా, స్థానికంగా నివసించే కొన్ని కుటుంబాలకు ఉపాధి కల్పించేలా 52 ఎకరాల్లో నిర్మితమైన టిడ్కో ప్రాంగణంలోనే అధునాతన దుకాణ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన చిలకలూరిపేట పట్టణ సమీపంలోని టిడ్కో ఇళ్ల వద్ద రూ.3.60 కోట్లతో నిర్మించ తలపెట్టిన దుకాణ సముదాయ నిర్మాణానికి (షాపింగ్ కాంప్లెక్స్) శంకుస్థాపన చేశారు. అనంతరం టిడ్కో గృహాలను పరిశీలించి, నివాసముంటున్న వారితో మాట్లాడిన ప్రత్తిపాటి వారు తెలియచేసిన సమస్యలు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

రూ.3.60 కోట్లతో 30 దుకాణాలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్



5,520 కుటుంబాలకు ఉపయోగపడేలా రూ.3.60 కోట్లతో 30 షాపులు వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, ఈ షాపులను స్థానికంగ నివసించే వారికే అందించే ఆలోచన చేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. టిడ్కో గృహాల్లో ఉండేవారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్న ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కొత్తగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ ను 6 నెలల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్టు ప్రత్తిపాటి చెప్పారు.



కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కౌన్సిలర్ జంగా సుజాత, బేరింగ్ మౌలాలి, పాములపాటి శివమ్మ, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, మున్సిపల్ డి.ఈ అబ్దుల్ రహీమ్ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ..



విజేత గణపవరం

గుంటూరు పట్టణంలోని, శ్రీ మల్టి స్పెషలిటీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్ ని అడిగి తెలుసుకొని, వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

## ప్రమాదవశాత్తు కౌండిన్య నదిలో పడి యువకుడు మృతి

పలమనేరువిజేత

సైకిల్ లో వస్తూ ప్రమాదవశాత్తు కౌండిన్య నదిలో పడి యువకుడు మృతి చెందాడు.గంగవరం మండలంలోని గుండుగల్లు గ్రామానికి చెందిన లేట్ మోహన్ ఆచారి తనయుడు సాయికిరణ్ (25) ఆదివారం గ్రామంలో నుండీ సైకిల్ తొక్కుకొంటూ సమీపంలోని దుకాణం వద్దకు వెళుతున్న క్రమంలో దారి మధ్యలోని సిమెంట్ దిమ్మెను ఢీకొని ప్రమాద వశాత్తు ప్రక్కనే నీటితో నిండిన కౌండిన్య నదిలో పడిపోయాడు.ఈ క్రమంలో నీటిలోతు ఎక్కువగా ఉండి పైకి రాలేని పరిస్థితి నెలకొంది.యువకుడు సాయికిరణ్ ఆచూకీ కోసం అతని కుటుంబ సభ్యులు ఎక్కడెక్కడో వాకబు చేసి చివరకు నదిలో పడిన సైకిల్ కనిపించింది.దీంతో నదిలో పడ్డాడని తెలుసుకున్న గ్రామస్తులు నీటి అడుగు భాగంలో కూరుకొని ఉన్న మృతదేహాన్ని ఈతగాళ్ళ సహాయంతో బయటకు తీశారు. అనంతరం యువకుడు మృతి చెందిన సమాచారాన్ని గంగవరం పోలీసులకు తెలిపి,శవాన్ని పోస్టుమార్టం కోసం పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.కాగా మృతి చెందిన యువకుడు సాయికిరణ్ తండ్రి ఇటీవల మృతి చెందగా,అతనికి ఒక తమ్ముడు మరియు చెల్లెలు ఉన్నట్లు తెలుస్తోంది.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న సాయికిరణ్ మృతితో కుటుంభ సభ్యులు దిక్కుతోచన స్థితిలోకి వెళ్లిపోయారు.కాగా యువకుడి మృతికి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# బలిజుల ఐకమత్యానికి నాంది శ్రీకాళహస్తిలో భవన నిర్మాణానికి శంకుస్థాపన

శ్రీకాళహస్తి,విజేత

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో బలిజ కాపు భవనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా బలిజ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఐకమత్యాన్ని చాటుకున్నారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బలిజ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మరో ఐదు నెలల్లో భవనం నిర్మాణం పూర్తవుతుందని నాయకులు తెలిపారు. ఎంతోకాలంగా ఉన్న బలిజ భవనం కల ఈరోజుతో సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బలిజ కమ్యూనిటీ పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు భవనం నిర్మాణం జరగకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఇకపై అందరూ ఒక్కతాటిపైకి వచ్చి భవనం నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

ఇప్పటికే విజయవాడ, గుంటూరు, శ్రీశైలం ప్రాంతాల్లో బలిజ కమ్యూనిటీ భవనాలు ఉండి, అక్కడ సోదరులకు వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు. అలాంటి సదుపాయాలు మన ప్రాంతంలో కూడా ఉండాలని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో కోలా ఆనంద్, అంజూరు తారక శ్రీనివాస్, శెట్టిపల్లి సురేష్, ముత్యాల పార్థసారథి, కొట్టే సాయి ప్రసాద్, స్వర్ణ మూర్తి, ఉప్పు కిష్టయ్య, పూల కృష్ణమూర్తి, దేవస్థానం పాలక మండలి సభ్యులు దండి రాఘవయ్య, గరికపాటి చంద్ర, వెంకటేష్ దుమ్ము రాయల్, నరేంద్ర, కండ్రిగ ఉమా, గాజులు సత్యం, కంఠ రమేష్, కాసరం రమేష్, పగడాల రాజు, మొగరాల గణేష్, వజ్రం కిషోర్, షణ్ముగం, ప్రభాకర్, పగడాల ప్రతాప్, చిలకా గోపి, హరీష్ రాయల్, వేణుగోపాల్, తుకారం, నాని, కంట ఉదయ్ కుమార్, జాజాల



ముని, మున్నా రాయల్ తదితర నియోజకవర్గ బలిజ నాయకులు పాల్గొన్నారు.ఐబలిజ కమ్యూనిటీ పెద్దలు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఐకమత్యంతో భవనం నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.



# శివాజీ శోభాయాత్ర విజయానికి మురుగన్ కృషి మరువలేనిది

పలమనేరు,విజేత

పట్టణంలో ఇటీవల జరిగిన శివాజీ మహరాజ్ శోభాయాత్ర అత్యంత విజయవంతం కావడానికి పట్టణంలో ని గంటాఊరు గంగమ్మ దేవస్థానం చైర్మన్ మురుగన్ కృషి మరువలేనిదని పట్టణ భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్,ఆర్ ఎస్ ఎస్ తదితర హిందూ సంఘాల ప్రతినిధులు ఆయనను కొనియాడారు. ఈసందర్భంగా గంటాఊరు లోని ఆయన కార్యాలయంలో సంఘాల ప్రతినిధులు ఆయనకు దుశ్శాలువ కప్పి,పచ్చటి మొక్కను బహుకరించి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇందులో శరవణ కుమార్, మురుగన్,ఉమాపతి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన షేక్ అమర్‌కు ఘన సన్మానం

**- బహుమతులు అందజేస్తున్న నున్న సంతోష్ కుమార్**

ఆత్మకూరు విజేత

చిత్తూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అమేచ్యూర్ రెజ్లింగ్ పోటీలలో అండర్-15 గ్రీకో రోమన్ విభాగం 68 కేజీల బరువు కేటగిరీలో షేక్ అమర్ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. ఈ విజయంతో ఆయన స్వగ్రామంమరియు పాఠశాలకు గౌరవం తీసుకొచ్చాడు.బట్టేపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పిడీగా ఉన్న కావాటి వెంకటకృష్ణయ్య శిక్షణలో సాధన చేస్తున్న షేక్ అమర్ కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని అందుకున్నాడు. కోచ్ అందించిన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఈ విజయానికి దోహదపడినట్లు బంధుమిత్రులు తెలిపారు.ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నున్న సంతోష్ కుమార్, కోచ్ కావాటి వెంకటకృష్ణయ్యను పిడి, షేక్ అమర్ ను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. భవిష్యత్తులో షేక్ అమర్‌కు ఎటువంటి సహాయం అవసరమైనా ముందుండి అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షేక్ అమర్ తల్లిదండ్రులు, బంధుమిత్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు. తమ కుమారుడు రాష్ట్రస్థాయిలో మెడల్ సాధించడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకపోయాయి. షేక్ అమర్ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు.